

ప్రజాజ్యోతి

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

# వరంగల్

ఆదివారం 7-09-2025 పేజీలు : 07

**వరంగల్, సెప్టెంబరు 3:** జిల్లాలో యూరియా కోసం నిరసనలు రోజురోజుకూ తీవ్రతరం అవుతున్నాయి. నిత్యం ఎక్కడో ఒకచోట యూరియా ఇవ్వాలంటూ రైతులు ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. వానాకాలం సీజన్‌లో వరిసాగుకు సరిపడా నిల్వలు ఉన్నాయని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. అధికారులు చెబుతున్న ప్రకారం జిల్లాలో సాగుకు సరిపడా నిల్వలు అందుబాటులో ఉంటే రైతులు నిరసనలబాట ఎందుకు పడుతున్నారో అంతు చిక్కని ప్రశ్నగా మిగిలింది. వ్యవసాయశాఖ అధికారులు ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడంతో యాసంగి సీజన్‌లో యూరియా కొరత తలెత్తలేదు. మార్క్‌ఫెడ్‌తో పాటు ప్రైవేటు మార్కెట్‌లోనూ యూరియా నిల్వలు సరిపడా అందుబాటులో ఉండటంతో ఎక్కడ కూడా రైతులు నిరసనలు తెలిపిన దాఖలాలు లేవు. ఇదిలా ఉంటే వానాకాలం సీజన్‌కు సంబంధించి వ్యవసాయ శాఖ సాగు ప్రణాళిక రూపొందించినప్పటికీ యూరియా కొరతతో ఆందోళనలు సాగుతుండటం గమనార్హం. వానాకాలం సీజన్‌కు సంబంధించి పంట సాగు

# యూరియా కష్టాలు తీరేదెన్నడో...

కోసం 28,506 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, 9,082 మెట్రిక్ టన్నుల డీఏపీ, 1,740 మెట్రిక్ టన్నుల ఎస్ఎస్‌పీ, 2,245 మెట్రిక్ టన్నుల ఎంవోపీ, 36,500 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ అవసరం ఉంటుంది. ఇప్పటి వరకు 20,222 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు చేరింది.

**ఆందోళన బాట పట్టిన రైతులు**

- **రోజుకోచోట వెల్లువెత్తుతున్న నిరసనలు**
- **సరిపడా నిల్వలు ఉన్నాయంటున్న అధికారులు**



## క్రీడల్లో జిల్లాకు అంతర్జాతీయ కీర్తిని తీసుకురావాలి

6 లో..

- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్- క్రీడాకారులను అభినందించిన కలెక్టర్





# కుడా చైర్మన్ ఇనగాల జన్మదిన వేడుకలు

- మెగా ఉచిత కంటి పరీక్ష శిబిరం..
- మెగా రక్త దాన శిబిరం

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 06, (ప్రజా జ్యోతి):** వరంగల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి జన్మదిన వేడుకలను ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు. ఇనగాల చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వారి సౌజన్యంతో మెగా రక్త దాన శిభిరం, శరత్ మాక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్స్, హన్మకొండ వారి సౌజన్యంతో మెగా ఉచిత కంటి పరీక్ష శిబిరం ఏర్పాటు చేశారు. శ్రీ భద్రకాళి, పద్మాక్షి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ప్రగతి నగర్ లోని శ్రీ వేంకటేశ్వర బదిరుల (చెవిటి,మూగ) ఉన్నత పాటశాలలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన సందర్భంగా పాటశాలకు వెల్లి చిన్నారుల మధ్య పుట్టిన రోజు వేడుకలను జరుపుకొని, పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు.

**మెగా రక్త దాన శిబిరం..**

దామెర మండలం గుడెప్పాడు లోని ఎన్. ఎస్.ఆర్ కన్వేషన్ హాల్ లో ఇనగాల చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వారి సౌజన్యంతో మెగా రక్త దాన శిభిరం మరియు శరత్ మాక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్స్, హన్మకొండ వారి సౌజన్యంతో మెగా ఉచిత కంటి పరీక్ష శిభిరాలను ప్రారంబించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు 220 మంది పాల్గొని రక్తదానం చేశారు. అనంతరం బోజనాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలియచేశారు. పరకాల పట్టణంలోని రాజధాని కేఫ్ వద్ద ఏర్పాటు చేసిన వద్ద పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. మొదట అంబేద్కర్ జంక్షన్ వద్ద నుండి ర్యాలీ నిర్వహించారు. అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేపించారు, అనంతరం శుభాకాంక్షలు తెలియచేశారు. ఆత్మకూరు గ్రామంలోని పోచమ్మగుడి వద్ద ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బందికి చీరలు పంచారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మొగిలిచెర్ల గ్రామంలోని మేకలబండ వద్ద మరియు గొర్రెకుంట, అంబేద్కర్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం వికలాంగునికి ఆర్టిఫిషియల్ కాలును మున్సిపాలిటీ సిబ్బందికి బట్టలను ఇనగాల చారిటబుల్ ట్రస్టు ద్వారా అందించారు.



## జనగామలో అత్యధిక ధర పలికిన గణేష్ లడ్డూ ఎక్కడంటే

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి) :** తెలుగు రాష్ట్రాల్లో గణేశుడు అంటే ఖైరతాబాద్, వినాయక లడ్డూ అంటే బాలాపూర్ గణేష్ లడ్డూ గుర్తుకు వస్తుంది. బాలాపూర్ గణేష్ లడ్డూ వేలంలో రికార్డు ధర పలకడం దశాబ్దాల చరిత్ర. అయితే గత కొన్నేళ్లుగా తెలంగాణలో ఇతర ప్రాంతాల్లో కూడా లడ్డూ వేలం పాటలు ఆసక్తిని రేపుతున్నాయి. తాజాగా జనగామ జిల్లా వెంకన్న కుంటలో జరిగిన గణేశుడి లడ్డూ వేలంపాట చరిత్ర సృష్టించింది. మొత్తానికి 76వేల రూపాయలు లడ్డు వేలం పాటలో దక్కించుకున్న దంపతులు దాసరి రాజు – సంధ్యారాణి వీరిని గణపతి పూజలు ఆశీర్వదించి ఎల్లవేళలా సుఖశాంతులతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని ఆ విఘ్నేశ్వరుని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



## నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

**ప్రశాంతంగా నిమజ్జనం జరగాలి : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 06 (ప్రజాజ్యోతి) :** తొమ్మిది రోజులు ఘనంగా పూజలు అందుకున్న గణనాథుని నిమజ్జనం ప్రశాంతంగా, సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. నెల్లుట్ల చెరువులో జరుగుతున్న వినాయక నిమజ్జన తీరును, వివిధ శాఖల ద్వారా చేసిన ఏర్పాట్లను డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏసీపీ పండరి చేతన్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. ముందుగా కలెక్టర్ నిమజ్జనం కోసం తీసుకొచ్చిన గణనాథునికి పూజలు చేయడం తో పాటు నిమజ్జనం జరిగే తీరును స్వయం గా పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు జారీ చేసారు. నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. పోలీస్, విద్యుత్, వైద్య, మున్సిపల్, అగ్నిమాపకశాఖ అధికారులు నిమజ్జనం పూర్తయెంతవరకు అలర్ట్ గా ఉండాలన్నారు. నిమజ్జనం కోసం 2 క్రేన్లు, 2 తెప్పలు, 25 మంది సిబ్బంది, పదిమంది గజ ఈతగాళ్ళను ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు, ఇబ్బందులు తలెత్తకుండా నిమజ్జనం ప్రశాంతంగా జరగాలన్నారు. ఇందుకోసం కలెక్టర్ వివిధ శాఖల అధికారులకు పలు ఆదేశాలను, సూచనలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపీరామ్, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

## టీజీబీ నూతన మేనేజర్ గా మధు బాధ్యతల స్వీకరణ



**మహాముత్తారం సెప్టెంబర్ 6. ప్రజాజ్యోతి:** తెలంగాణ గ్రామీణ బ్యాంకు మహాముత్తారం శాఖ నూతన మేనేజర్ గా పి.మధు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ బ్యాంకు మేనేజర్ గా పనిచేస్తున్న సంతోష్ సిద్దిపేట జిల్లా కొమురవెల్లికి బదిలీ కాగా ఆయన స్థానంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడులో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గా పనిచేసిన పి.మధు శనివారం మహాముత్తారం టీజీబీ బ్యాంకు మేనేజర్ గా నూతన బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఒక్కరూ మధ్యవర్తుల ప్రమేయం లేకుండా బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

## చెరగని చిరునవ్వు..బెదరని ఆత్మవిశ్వాసం ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**-ఘనంగా "వరంగల్ కూడా చైర్మన్"..జన్మదిన వేడుకలు**

**-కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన మండల పార్టీ అధ్యక్షుడు చోల్లేటి మాదవరెడ్డి**



**సంగెం,సెప్టెంబర్06(ప్రజాజ్యోతి):** వరంగల్ కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో మండల పార్టీ అధ్యక్షుడు మాదవరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్స్ మెట్టుపెల్లి రమేష్,మడత కేశవులు,జనగాం రమేష్,సమన్వయ కమిటీ సభ్యులు కందగట్ల నరహరి,ఇండ్ల రవి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అచ్చ నాగరాజు,నరసింహ నాయక్,మైనార్టీ అధ్యక్షులు పాషా,కిషోర్ యాదవ్,ఎస్సిసెల్ గుండేటి రాజు కుమార్,ఎస్టీ సెల్ అధ్యక్షులులక్ష్మణ్‌నాయక్,పులిసాంబయ్య,జగన్నాధచారి,మునుకుంట్లమోహన్,ఆగపాటి రామకృష్ణ,రాజేష్,కోడూరి సంపత్,నమిండ్ల ఏలీయా,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**-తెలంగాణ ప్రజాసంఘం రాష్ట్ర సెక్రెటరీ గుడికందుల వీరేశం**



**సంగెం,సెప్టెంబర్06(ప్రజాజ్యోతి):** తెలంగాణ తల్లి ఉద్యమమే ఊపిరిగా పేదల అభివృద్ధి లక్ష్యంగా ఎట్టి చాకిరి విముక్తి కోసం భూమికోసం, భుక్తి కోసం, పోరాడిన దిశాలి తల్లి చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని సెప్టెంబర్ 10న రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని తెలంగాణ బీసీ ప్రజాసంఘం రాష్ట్ర కార్యదర్శి గుడికందుల వీరేశం పిలుపునిచ్చారు. ఐలమ్మ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్యంగా రజకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## జి ఎస్ టి పన్ను తగ్గింపు ను మధ్య తరగతి ప్రజలు హర్షిస్తున్నారు

**-ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన భాజపా నాయకులు**

**-బీజేపీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజుగౌడ్.**



**టేకుమట్ల సెప్టెంబర్ 6 ప్రజాజ్యోతి న్యూస్:** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చరిత్రాత్మక పన్ను తగ్గింపుల నిర్ణయాన్ని హర్షిస్తూ బీజేపీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో మధ్య దిగువ మధ్య తరగతి ప్రజల తరుపున ప్రధాని మోడీ కి కృతజ్ఞతలు తెలియజేసి పాలాభిషేకం చేసారు. అనంతరం నాగరాజుగౌడ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ దేశ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజలపై ఆర్థిక భారాన్ని మరింత తగ్గించేందుకు జీఎస్టీ స్లాబ్ లను భారీగా తగ్గించి దేశ ప్రజల కు ముందే దీపావళి పండుగ వాతావరణం కల్పించారని అన్నారు. భారతదేశాన్ని ప్రపంచంలోనేఅభివృద్ధిలో అగ్రగామిగా నిలబెట్టాలని ప్రధాని నరేంద్రమోడీ ప్రయత్నిస్తున్నారన్నారు. జీఎస్టీ ని తగ్గిస్తూ కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో దేశ వ్యాప్తంగా మధ్య దిగువ మధ్యతరగతి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని మోడీకి అండగాఉంటామనిచెప్తున్నారన్నారు. వ్యవసాయయంత్రాలు,ఎరువులపైకూడా భారీగాపన్నుతగ్గింపులు వ్యవసాయదారులకు గొప్పఉపశమనమనిటాబ్లెట్లు,ఆరోగ్య ఉపకరణాల పై కూడా పన్నులు భారీగా తగ్గించారని,సిమెంట్, పెయింట్స్ పై తగ్గింపు నిర్మాణ వ్యయాన్ని తగ్గిస్తుందని,ఆరోగ్య భీమా,జీవితభీమా పై పన్నుపూర్తిగాతొలగించడం చాలాగొప్పనిర్ణయమన్నారు. ఈ పన్ను తగ్గింపునిర్ణయంమధ్య తరగతిలో మోడీకి ఉండే ఆదరణను రెట్టింపు చేస్తుందని ఆ వర్గ ప్రజల నుంచి వస్తున్న స్పందనను చూస్తేఅర్థమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు బండారి సమ్మయ్య,గాజుల అజయ్,బిజెపి సీనియర్ నాయకుడు కూర సురేందర్ రెడ్డి, మేకల వీరారెడ్డి,భూత్ అధ్యక్షులు కనుగంటి వెంకటేష్,సాయి,మంద వెంకటేష్,మండల నాయకులు దానవేనిచిన్న కుమార్,చిలుక ప్రణీత్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వామివారిని దర్శించుకున్న పి ఆర్ చీఫ్ ఇంజనీర్




**కాళేశ్వరం. సెప్టెంబర్ 6.ప్రజాజ్యోతి:** దక్షిణ కాశీగా పేరుగాంచిన కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర స్వామివారిని శనివారం నాడు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ నంగునూరు అశోక్ కుమార్ దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులతో ఆలయం ముందుకు రాగానే ఆలయ అర్చకులు మర్యాదపూర్వకంగా ఆలయంలోకి ఆహ్వానించి స్వాగతం పలికరు. ఆలయంలో ని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి వారికి అశోక్ దంపతులు ప్రత్యేక అర్చన పూజలు చేపట్టారు. పార్వతి దేవి అనుబంధ ఆలయంలోని శుభానంద దేవి అమ్మవారికి కుంకుమార్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చక స్వాములు స్వామి వారి శేష వస్త్రాలతో ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదం అందజేశారు. వారి వెంట ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న చెంచుపల్లి ప్రధానోపాధ్యాయులు దుస్స సధాకర్



**ప్రజాజ్యోతి రేగొండ సెప్టెంబర్ 6:** ఉమ్మడి రేగొండ మండలం చెంచుపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్న సుధాకర్ 2025 సంవత్సరానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు,జిల్లా విద్యాధికారి ముద్దమల్ల రాజేందర్ సమక్షంలో జిల్లా విద్యాశాఖ ఏర్పాటు చేసిన సన్మాన మహోత్సవములో సమక్షంలో జిల్లా విద్యాశాఖ ఏర్పాటు చేసిన సన్మాన మహోత్సవములో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును దుస్స సుధాకర్ అందుకున్నారు. చెంచుపల్లె పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న దుస్స సధాకర్ అంకితభావం వృత్తినిబద్ధత కలగలిసిన ఉపాధ్యాయుడని అవార్డు తీసుకుంటున్న శుభ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. అవార్డు గ్రహీత సుధాకర్ ను పిఆర్ టి యు జిల్లా అధ్యక్షులు రేగురి సుభాకర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్,ఉపాధ్యాయులు మధుకర్ రెడ్డి,కామెడీ సతీష్ రెడ్డి,సూదం సాంబమూర్తి,బిల్లా రఘునాథరెడ్డి,కుసుమ వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు.

# ఫోటో ట్రేడ్ ఎక్స్పో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-ఫోటోగ్రాఫర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు రఘోత్తం రెడ్డి.**

**-పోస్టర్ ను ఆవిష్కరించిన రేగొండ ఎస్సై రాజేష్.**



**ప్రజాజ్యోతి రేగొండ సెప్టెంబర్ 6:** ఈనెల హైదరాబాదులో జరిగే ఫోటో ఎక్స్పో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండ రఘోత్తం రెడ్డి తెలిపారు. శనివారం రేగొండ మండల కేంద్రంలో ఫోటోగ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షులు జంబుల రఘుపతి ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఫోటో ఎక్స్పో పోస్టర్ ను ఎస్సై రాజేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఈనెల 19, 20, 21 తేదీలలో హైదరాబాదులో జరిగే ఫోటో ట్రేడ్ ఎక్స్పో కార్యక్రమానికి ఫోటోగ్రాఫర్ లంతా పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఫోటో,వీడియోల పైన,నూతన టెక్నాలజీ గురించి అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ పాల్గొని నూతన టెక్నాలజీని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ల సంఘం ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాముల రాజు,ఫోటోగ్రాఫర్ల సంఘం జిల్లా కోశాధికారి ఏల్దండి రాకేష్,మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రాజేందర్ నాయక్,మండల కోశాధికారి బండి కమలాకర్,ఫోటోగ్రాఫర్లు జోరు సుదర్శన్,మోరే మొగిలి,సింగరి సతీష్,మల్లెబోయిన స్వామి,చుట్టాకుల సుమన్,పల్లెబోయిన వెంకటేష్,సామల సురేందర్ రెడ్డి,పబ్బ నాగరాజు,కోల రాజు,బైకాని విజేందర్,ఖ్యాతం నాగరాజు,మోటం రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో జనగామలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

**-వాస్తవ చరిత్రను వక్రీకరిస్తున్న బిజెపి గోబెల్స్ ప్రచారాన్ని యువజన, విద్యార్థులు ఖండించాలి**

**- మాజీ శాసనసభ్యులు సిపిఐ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ : సి హెచ్ రాజారెడ్డి**




**జనగామజిల్లాప్రతినిధి, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి) :** ప్రపంచ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడ్డ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వాస్తవాలను వక్రీకరిస్తున్న బిజెపి గోబెల్స్ ప్రచారాన్ని ఖండించడానికి, నేటి యువజన విద్యార్థులు వాస్తవాలను తెలుసు కోవాలని జనగామ మాజీ శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్, కామ్రేడ్ సిహెచ్ రాజారెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం సిపిఐ జనగామ జిల్లా కార్యాలయము గబ్బెట గోపాల్ రెడ్డి భవనంలో పార్టీ జిల్లా సమితి సమావేశం కామ్రేడ్ జీడి ఎల్లయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజారెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో భూమికోసం కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం, దున్నేవానికే భూమి కావాలని, ప్రజలను పిడిస్తున్న నాజి నైజం రాచరిక దురంతాలకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది, ఎర్రజెండా మృత వీరుల ప్రాణ త్యాగాలతో , సాయుధ పోరుకు భయపడ్డ నాటి నైజాం ప్రభుత్వం 1947 సెప్టెంబర్ 17న భారతదేశంలో విలీనం చేశారనీ. ఇది భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సాధించిన పోరాటం అని అన్నారు. ఇటువంటి పోరాటాన్ని ఏనాడు దేశ స్వాతంత్రం కోసం గానీ, నైజాము రాచరికనికి వ్యతిరేకంగా గాని పోరాటం అంటే తెలియని, పాల్గొనని బీజేపీ ఆర్ఎస్ఎస్ వారు కుచ్చుతబుద్ధితో తెలంగాణ రైతంగ సాయుధ పోరాటాన్ని మసి పూసి మారేడుగాయ చేసి , రజాకర్ వంటి తప్పుడు చిత్రాలను నిర్మించి, ప్రజలకు చూపిస్తూ గోబెల్స్ వారసులుగా చలాన్ అవుతున్న బిజెపి కుట్రలను కుతంత్రాలను నేటి యువజన విద్యార్థులు అధ్యయనం చేసి వారి తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని రాజారెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా సెప్టెంబర్ 13న జనగామలోని తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట యోధుడు , అమరవీరుడు నల్ల నరసింహులు విగ్రహం వద్ద నుండి ప్రచార జాత బయలుదేరి, దేశ్ముఖ విష్ణురి రామచంద్రారెడ్డి గుండాల చేత హత్య గావించబడిన షేక్ బంధగి స్థూపం వద్ద నివాళులర్పించి, ధర్మాపురంలో జాటూత్ మృతవీరుల స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించి, పాలకుర్తిలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద బహిరంగ సభ జరిపి, అక్కడనుండి గబ్బెట గ్రామంలోని తెలంగాణ రైతంగ సాయుధ పోరాట గేరిల్లా దళాలకు సాయిధ శిక్షణ ఇచ్చిన సెంట్రల్ దళ కమండరు గబ్బెట తిరుమల్ రెడ్డి , మోహన్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కారి పోరాట యోధుల స్తూపాల వద్ద నివాళులర్పించి బహిరంగ సభలో నాయకులు మాట్లాడతారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ తక్కినపల్లి శ్రీనివాసరావుతో పాటు రాష్ట్ర నాయకులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. కావున ఈ వాస్తవ పోరాట తెలుసుకోవడానికి యూత్ యువకులు మేధావులు ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా రాజారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరు సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శిలు ఆది సాయన్న ఆకుల శ్రీనివాస్, జిల్లా నాయకులు సొప్పరి సోమయ్య ,కావటి యాదగిరి, జువారి రమేష్ ,రావుల సదానందం, పాతూరు ప్రశాంత్ ,భువనగిరి కుమారస్వామి, ఎండి యూనస్, మోటె శ్రీశైలం, మాలోత్ సీతారాం నాయక్, చామకూర యాకూబ్, గుగులోత్ సఖి, తేజావత్తు విజయ, తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల కు సత్కారం




**టేకుమట్ల సెప్టెంబర్ 6 ప్రజాజ్యోతి న్యూస్:** ఉపాధ్యాయదినోత్సవం సందర్భంగా టేకుమట్ల మండల విద్యావనరుల కేంద్రంలో నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయుల గా విద్యారంగంలో విశేష సేవలు అందించిన 11 మందిఉపాధ్యాయులనుమండలఅధికారులు ఘనంగాసత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసీల్దార్ కె.విజయలక్ష్మి హాజరైనారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి చిదిరాల సుధాకర్ మాట్లాడుతూ"విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అపూర్వం. నిబద్ధత, అంకితభావంతో పనిచేసేఉపాధ్యాయులు సమాజ అభివృద్ధికి బలమైన పునాది వేస్తారు"అనిఅన్నారు. ఉపాధ్యాయులందరూ మరికొంత అంకిత భావంతో పనిచేస్తూ, జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎదగాలనిసూచించారు. **ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు:**కె.ప్రసాద్(జెడ్ పి హెచ్ ఎస్ వెలిశాల),జి.పద్మ,బి. వేణు(జెడ్ పి హెచ్ ఎస్ రాఘవరెడ్డిపేట),ఎస్. కవిత(జెడ్ పి హెచ్ ఎస్ టేకుమట్ల),ఎన్. స్వప్న(కేజీబీవీ టేకుమట్ల),ఎం. వెంకటేశ్వర్లు(ఎంపీపీ ఎస్ వెలిశాల),ఆర్. ప్రవీణ్ కుమార్, (ఎంపీపీఎస్ రాఘవపూర్),బి.మాధవి(ఎంపీపీఎస్ వెల్లంపల్లి),బి. హరికృష్ణ(ఎంపీపీఎస్ రాఘవరెడ్డిపేట), దయాకర్(ఎంపీపీఎస్ రామకృష్ణాపూర్). కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, యూనియన్ సభ్యులు, మండల కోఆర్డినేటర్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 17వ తేదీన పోస్టల్ పెన్షన్ అదాలత్

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి) :**

ఈనెల 17వ తేదీన పోస్టల్ పెన్షన్ అదాలత్ కు సంబంధించిన ఫిర్యాదులపై మధ్యాహ్నం 12 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తున్నందున ఫిర్యాదుదారులు ఈనెల 12వ తేదీలోపు తమ విజ్ఞప్తులు అందజేయాలని హనుమకొండ డివిజన్ పోస్టల్ కార్యాలయం శనివారం ఒక ప్రకటన లో తెలిపింది. హనుమకొండ పోస్టల్ పెన్షనర్లు తమ ఫిర్యాదులను ఒక పోస్టల్ కవర్లో పెట్టి కవర్పై పోస్టల్ పెన్షన్ అదాలత్ ఆఫ్ హైదరాబాద్ రీజియన్ అని తప్పక వ్రాయాలని ద సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, పోస్ట్మాస్టర్ జనరల్, హైదరాబాద్ రీజియన్, హైదరాబాద్-1 ,తెలంగాణ సర్కిల్ డాక్ సదన్, 5%ష్ట్ర% ఫ్లోర్, ఆబిడ్స్, హైదరాబాద్-500001 అను చిరునామాకు, లేదా ఈ-మెయిల్ %ఖశీఱట్ఝ.ష్ఠఎనవతీఝఎఎఅఅఎఖఝజూశీర్.స్త్రశీజ.అఅ% కు ఈనెల 12వ తేదీ లోగా పంపాలన్నారు.

# వాటర్ క్యాన్లను పంపిణీ బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి చౌదర్ పల్లి సతీష్

**లింగాల ఘనపూర్, సెప్టెంబర్,06 (ప్రజాజ్యోతి):**-మండలం వ ం ఒ డ ల ం లో ని మాణిక్యాపురం గ్రామంలో జనగామ జిల్లా బిజెపి పార్టీ కార్యదర్శి సొంత నిధులతో గ్రామంలోని ప్రజలకు సుమారు 300వందల వాటర్ క్యాన్లను బిజెపి పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి చౌదరిపల్లి సతీష్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన నా వంతు సహాయంగా గ్రామంలోని ప్రజలకు అందజేయడం జరిగిందని రాజకీయాలకతీతంగా ప్రజల కోసం సేవా కార్యక్రమాలు చేయడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో మాణిక్యపురం బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు బండ ఆంజనేయులు, బీజేవైఎం రాష్ట్ర ప్రోటోకాల్ కన్వీనర్ దూసర విజయకుమార్, వడగం రాజేష్,రాగం బాలరాజు, వడగం కరుణాకర్, వడగం హరీష్, మరి కుక్కల ప్రశాంత్, బడికేమల్లేష్, చౌదర్పల్లి మహేందర్, చౌదర్పల్లి రవి, బడికే కర్ణాకర్, బడికే చంద్రం, రాగం భాను ,నర్ర అజయ్ రెడ్డి, మరి కుక్కల పరశురాములు తదితరులు పాల్గొన్నారు.



# పి.ఎం శ్రీ స్కూల్ జవహర్ నవోదయ విద్యాలయాల్లో 9, 11 వ తరగతి 2026-27 విద్యాసంవత్సరానికి ప్రవేశాలు

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి) :** ఉమ్మడి వరంగల్ జిల్లా పిఎం శ్రీ స్కూల్ జవహర్ నవోదయ విద్యాలయంలో 9, 11వ తరగతి 2026-27 ప్రవేశానికి సంబంధించి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని విద్యాలయ ప్రిన్సిపాల్ బి. పూర్ణిమ తెలిపారు.

దరఖాస్తు గడువు 2025 సెప్టెంబర్ 23, ఎంపిక పరీక్ష తేదీ - 2026 ఫిబ్రవరి 07 న జరగనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఉమ్మడి వరంగల్ జిల్లా వారై ఉండాలని, 9వ తరగతికి దరఖాస్తు చేసుకునేవారు 2025-2026 విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదువుతూ ఉండాలని, అలాగే మే 01, 2011 నుండి జూలై 31, 2013 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. 11వ తరగతికి దరఖాస్తు చేసుకునేవారు 2025-2026 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుతూ ఉండాలని, అలాగే జూన్ 1, 2009 నుండి జూలై 31, 2011 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునేవారు ఎన్విఎస్ వెబ్ సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని. క్రింది లింకు ద్వారా కూడా దరఖాస్తు చేసుకోగలరని విద్యాలయ ప్రిన్సిపాల్ బి. పూర్ణిమ తెలిపారు.

# 51 వ డాక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి) :** హైదరాబాద్, తెలంగాణ సర్కిల్ ఈనెల 17వ తేదీన 51వ డాక్ అదాలత్ ను నిర్వహిస్తున్నందున హనుమకొండ పరిధిలోని ప్రజలు తపాలా శాఖకు సంబంధించిన ఫిర్యాదులు అందచేయాలని హనుమకొండ డివిజన్ పోస్ట్మాస్టర్ జనరల్ సహాయ సంచాలకులు కే శ్రీకాంత్ తెలిపారు. జనగామ జిల్లా ప్రజలు తమ ఫిర్యాదులను ఈ నెల 8వ తేదీలోగా అట్టి ఫిర్యాదుల వివరాలను కవరులో పెట్టి కవర్పై 51 డాక్ అదాలత్ అని తప్పక వ్రాయాలని, కే. శ్రీకాంత్, అసిస్టెంట్ డైరెక్టర్, పోస్టుమాస్టర్ జనరల్, హైదరాబాద్ రీజియన్, హైదరాబాద్- 500001 అను చిరునామాకు పోస్ట్ ద్వారా పంపించాలన్నారు. అట్టి ఫిర్యాదులను ఈనెల 17వ తేదీ ఉదయం 11 గంటలకు గూగుల్ మీట్ ద్వారా పరిష్కరిస్తారని తెలిపారు.

# కామ్రేడ్ విజయ్ శంకర్ ఝా మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**



**నర్సంపేట/ప్రజాజ్యోతి:** యంసిపిఐ(యు) మాజీ పోలిట్ బ్యూరో సభ్యుడు, పార్టీ కేంద్ర కమిటీ శాశ్వత ఆహ్వానితులు కామ్రేడ్ విజయ్ శంకర్ ఝా మృతి ప్రజా ఉద్యమాలకు,ఎంసిపిఐ(యు) పార్టీకి తీరని లోటని పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఈ రోజు నర్సంపేట ఓంకార్ భవన్ లోఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో రాజస్థాన్ కోటా తల్వాండిలో తన 88 సంవత్సరాల వయస్సులో వృద్ధాప్యంతో అమరత్వం పొందిన పార్టీ మాజీ పోలిట్ బ్యూరో సభ్యులు సీనియర్ నేత కామ్రేడ్ విజయ్ శంకర్ ఝా చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం పార్టీ నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షతన జరిగిన సంతాప కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ విజయ్ శంకర్ ఝ కార్మిక ఉద్యమాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తూనే రాజస్థాన్ రాష్ట్ర పార్టీ నిర్మాణంలో కామ్రేడ్ మోహన్ పునామియాతో కలిసి కీలకమైన బాధ్యతలు నిర్వహించిన గొప్ప మార్క్సిస్ట్ నాయకుడని ఉన్నారు. కామ్రేడ్ ఓంకార్ చూపిన బాటలో బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారీ పాలకవర్గ శక్తులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు ఐక్యత కోసం నిరంతరం పరితపించిన గొప్ప వ్యక్తి అని అలాంటి వ్యక్తి మరణం కష్టజీవుల పోరాటాలకు కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరనిలోటని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధననే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి ఐక్య ప్రజానాట్యమండలి, మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శులు కన్నం వెంకన్న వంగల రాగసుధ పార్టీ రాష్ట్ర నాయకులు కుటుంబ బాబురావు నాగెల్లి కొమురయ్య కనకం సంధ్య జిల్లా నాయకులు మాలోత్ సాగర్ సుంచు జగదీశ్వర్ ముక్కెర రామస్వామి కొత్త కొండ రాజమౌళి కేశెట్టి సదానందం ఐతమ్ నాగేష్ మాలోత్ మల్లికార్జున్ ప్రభాకర్ ఓదేలు దాసు కుమారస్వామి నరసయ్యలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# 19మందికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు

**-ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన మండల విద్యాధికారి జి.రాము**



**సంగెం,సెప్టెంబర్06(ప్రజాజ్యోతి):** మండలకేంద్రంలోని విద్యావనరుల కేంద్రం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను మండల విద్యాధికారి జి.రాము సన్మానించారు.గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల నుండి అంజీవర్ధన్ రెడ్డి(లోహిత),స్కూల్అసిస్టెంట్లనుండి వి.కొమురయ్య(సంగెం), బి.బాబురావు(లోహిత),కే.వాసుదేవరెడ్డి(గవిచర్ల),రామచంద్రం(మొండ్రాయి),ఎస్.సుస్మిత(ఎల్గూర్ రంగంపేట),కే.నీలిమ (కేజీబివి),ఎస్.విజయ(తిమ్మాపురం),పి.రవీందర్(తీగరాజుపల్లి),కమరున్నిసాబేగం(నార్లవాయి), వి.ఎం.రమాదేవి(ఎల్ ఎల్ తండా),ఎస్.భావన(పళ్ళార్గుడా), డా.కిషోర్(గవిచర్ల), ప్రవీణ్ కుమార్(షాపూర్) ,కే.జానా(సంగెం),సిఆర్పిల నుండి శ్రీధర్,సరిత,ప్రైవేట్ పాఠశాలల నుండి ఎన్.మంజుల, ఎం.కృష్ణలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు విజయ,నరసింహచారి, సారంగపాణి, వివిధసంఘ నాయకులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# గణపతి వద్ద ప్రత్యేక పూజలు చేసిన జడ్జి డా. కంచ ప్రసాద్



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి):** శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని సికింద్రాబాద్ మెట్రోపాలిటన్ జడ్జి డాక్టర్ కంచ ప్రసాద్ అన్నారు. శనివారం నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలోని మహంకాళి దేవాలయం వద్ద శ్రీ మహంకాళి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలలో సికింద్రాబాద్ మెట్రోపాలిటన్ జడ్జి డాక్టర్ కంచ ప్రసాద్ తన మిత్రులతో కలిసి గణపతి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కంచ ప్రసాద్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నవరాత్రి ఉత్సవాలను చాలా వైభవంగా నిర్వహించారని, నిమజ్జన కార్యక్రమాన్ని కూడా మహారాష్ట్ర లోని జాల్నా నగరం నుండి వచ్చిన కళాకారులతో వివిధ వాయిద్యాలతో ఊరేగింపు నిర్వహించడం అభినందనీయమని ఇంత ఘనంగా నిర్వహించిన శ్రీ మహంకాళి యూత్ అసోసియేషన్ ప్రతినిధులను డాక్టర్ కంచ ప్రసాద్ అభినందించారు. పూజలో సబ్ రిజిస్ట్రార్ శివారపు సురేష్ బాబు, 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ఎలుకుర్తి ఆనంద్ మోహన్, స్థానిక పెద్దలు దామెరకొండ కరుణాకర్, బుక్క సతీష్ కుమార్, శంకేసి గణేష్, ఎం బుచ్చిబాబు లతోపాటు శ్రీ మహంకాళి యూత్ అసోసియేషన్ ప్రతినిధులు కందగట్ల జీవన్ కుమార్, కొండ్రెడ్డి నవీన్ రెడ్డి, తివారి మహేష్, శంకేసి వేణు, కందగట్ల అభిరామ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి

**- ఏకేఆర్ కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 06(ప్రజాజ్యోతి):**



గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గల పలు వినాయక మండపములను ఏకేఆర్ కన్స్ట్రక్షన్స్ అండ్ డెవలపర్స్ బాధ్యులు సందర్శించి గణేష్ మండప నిర్వాహకులకు చిరు "జ్ఞాపిక" లను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవడం సంతోషకరం అని రాబోయే రోజుల్లో సనాతన ధర్మాన్ని విశిష్టతను రాబోయే తరాలకు తెలియచేయడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏకేఆర్ భాధ్యులు తాళ్లపెల్లి అర్జున్, అరె కార్తీక్, బక్కి రంజిత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# శ్రీ నేతాజీ పాఠశాల ఉపాధ్యాయురాలికి ఉత్తమ పురస్కారం



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్06:** మండలంలోని బసవరాజు పల్లి శ్రీ నేతాజీ పాఠశాల ఉపాధ్యాయురాలు వెంకటలక్ష్మి ఉత్తమ పురస్కారానికి ఎంపికయ్యారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకల్లో ఈ అవార్డును వెంకటలక్ష్మి అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఉడుత సాంబయ్య, యాదవ్ ప్రిన్సిపల్ సారయ్య లు ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# రికార్డ్ స్థాయిలో పదివేల పైచిలుకు విగ్రహాల నిమజ్జనం

- తెల్లవారుజాము వరకు శోభాయాత్రలు జరగడం వల్ల కొంత గ్యాప్ ఏర్పడింది


- 36 గంటల పాటు సిబ్బంది శ్రమకూర్చి సేవలు అందించారు



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 06(ప్రజాజ్యోతి):** వరంగల్ నగరానికి సంబంధించిన అన్ని నిమజ్జన ప్రాంతాల ప్రత్యేక అధికారుల నివేదిక ప్రకారం మధ్యాహ్నం 2 గంటల వరకు నిమజ్జనం పూర్తయిందని అధికారులు తెలిపారు. విగ్రహాల సంఖ్య పెరగడం, ఆలస్యంగా తెల్లవారుజామువరకు శోభాయాత్రలు జరగడం వల్ల చిన్నవడ్డేపల్లి చెరువు వద్ద కొంత గ్యాప్ ఏర్పడిందని, అదనంగా సిబ్బందిని పిలిపించి ఆలస్యంగా వచ్చిన విగ్రహాలను నిమజ్జనం చేయడం జరిగిందని జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయి ఒక ప్రకటనలో తెలిపారు. గత సంవత్సరం (6500) తో పోల్చుకొంటే ఈ సంవత్సరం రికార్డ్ స్థాయిలో పదివేల పైచిలుకు విగ్రహాల సంఖ్య పెరిగాయని అన్నారు. జిడబ్ల్యుఎంసి పక్షాన అన్ని శాఖల సమన్వయంతో చెరువుల వద్ద అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. 36 గంటల పాటు సిబ్బంది శ్రమకూర్చి సేవలు అందించారని, నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహణకు సేవలందించిన ప్రతి ఒక్కరికి కమిషనర్ అభినందనలు తెలియజేశారు.

## శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**ఎమ్మెల్యే జీఎస్సార్.**



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్06:** శనివారం గణపురం మండలం బుద్దారం గ్రామంలో శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి ఆలయంలో భూపాలపల్లి సింగరేణి జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి, పంచాయతీ రాజ్ అధికారులతో కలిసి పూజలు చేసిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పంచాయతీ రాజ్ అధికారులు, సింగరేణి అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రావులపల్లి గ్రామంలో బేయర్ కంపెనీ వారి రైతు అవగాహన సదస్సు



**ప్రజాజ్యోతి రేగొండ సెప్టెంబర్ 6:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలోని రావులపల్లి గ్రామంలో బేయర్ కంపెనీ వారు రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిసిఎం శివేశ్ రెడ్డి పాల్గొని రైతులకు బేయర్ కంపెనీ యొక్క నూతన ఉత్పాదన అయినా బికోట గుళికల గురించి రైతులకు వివరించి,రైతులు తమ వరి పొలాలలో బికోట గుళికలు వాడి మోగి పురుగును సమర్థవంతంగా అరికట్టవచ్చుని,తద్వారా రైతులకు ఎకరాకు ఐదు నుంచి ఆరు బస్తాల ఎక్కువ ధాన్యం లభిస్తుందని అన్నారు.అలాగే బెయర్ కంపెనీ యొక్క లేసెంట,వయాగో మందుల యొక్క పనితీరును రైతులకు వివరించారు.రైతులు మందులు పిచికారి చేసేటప్పుడు కచ్చితంగా గ్లౌజులు,మాస్కులు ధరించి గాలి యొక్క దిశను బట్టి మందులు పిచికారి చేసుకోవాలని ఆయన రైతులకు సూచించారు.ఎండల తీవ్రత దృశ్య రైతులు ఉదయం నుండి 11 గంటల వరకు మాత్రమే మందులు పిచికారి చేసుకోవాలని అలాగే సాయంత్రం పూట మూడు నుంచి సాయంత్రం 6 గంటల వరకు మందులు పిచికారి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతులు తమ సందేహాలను సిసిఎం గారితో పంచుకొని తగు సూచనలతో పాటు సలహాలను పొందారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ ఓ అన్నారపు రమణారెడ్డి,రావులపల్లి గ్రామంలోని పలువురు రైతులు పాల్గొన్నారు.

# మండల స్థాయిలో గురుపూర్ణిమ వేడుకలు




**తరిగొప్పుల, సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి):** జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ తరిగొప్పుల మండలంలో గురుపూర్ణిమ వేడుకలను ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి జానకి ముఖ్యఅతిథిగా హాజరై ఉపాధ్యాయులకు సన్మానం చేశారు.విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అపారమని, ప్రతి బిడ్డ విజయానికి గురువు మార్గదర్శకుడని ఆమె పేర్కొన్నారు. హెచ్.ఎం. మధుసూదన్ రెడ్డి కూడా ఈ సందర్భంలో మాట్లాడుతూ –"ఉపాధ్యాయుల త్యాగమే సమాజ నిర్మాణానికి పునాది" అని అన్నారు.కార్యక్రమంలో ఎంఈఓ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని గురువుల పట్ల గౌరవాన్ని వ్యక్తం చేశారు.

## ప్రొబెల్ పాఠశాల ఉపాధ్యాయుడు జగన్ కు ఉత్తమ పురస్కారం



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్06:** గణపురం మండల కేంద్రంలోని ప్రొబెల్ పాఠశాల డైరెక్టర్ ఉపాధ్యాయుడు జగన్ రెడ్డి ఉత్తమ పురస్కారంఅందుకున్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉపాధ్యాయదినోత్సవం సందర్భంగా శనివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కలెక్టర్ రాహుల్ శర్మ ల చేతుల మీదుగా సుంకరి జగన్ రెడ్డి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ల్యాదల్ల కృష్ణ గౌడ్ ప్రిన్సిపాల్ ,పబ్బ శివ శంకర్ గౌడ్ , డైరెక్టర్ ల్యాదల్ల యాదగిరి గౌడ్ ఉపాధ్యాయ బృందం జగన్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జర్నలిస్ట్స్ డే




**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి):** వాసవి క్లబ్ వరంగల్ సెంట్రల్ యూనిట్ వారి ఆధ్వర్యంలో "జర్నలిస్టు డే" ను ఘనంగా నిర్వహించారు. శనివారం నగరంలోని పిన్నవారి వీధిలో గల శారద ఉన్నత పాఠశాలలో వాసవి క్లబ్ వరంగల్ సెంట్రల్ యూనిట్ వారోత్సవాల్లో భాగంగా జర్నలిస్టులను సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు అనంతుల కుమారస్వామి మాట్లాడుతూ నిజాన్ని వెలుగులోకి తెచ్చే కలం వీరులు, ప్రజా సమస్యల కోసం కృషి చేసే పాత్రికేయులు, ప్రజాస్వామ్యానికి కాపలాదారులైన జర్నలిస్టులందరికీ జర్నలిస్ట్ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సీనియర్ పాత్రికేయులు బుదారపు శ్రీనివాస్, వడ్డిచెర్ల శ్రీనివాస్, కే నందకిషోర్, ఆవునూరి కుమారస్వామి, దివ్వెల పూర్ణ చందర్ లను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ వరంగల్ సెంట్రల్ అధ్యక్షుడు అనంతుల కుమారస్వామి, ఉపాధ్యక్షుడు దివ్వెల పూర్ణచందర్, కోశాధికారి చెల్పూరు హేమచందర్, ప్రతినిధులు పాల సత్యనారాయణ, జంధ్యం కరుణాకర్, గుముడవెల్లి సురేష్, మల్లికార్జున్, తోట పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## వంగర గ్రామ శాఖ అధ్యక్షురాలిగా సంధ్యా



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి):** వంగర గ్రామ శాఖ అధ్యక్షురాలు గా సంధ్యాను శనివారం నియమించారు. జిల్లా ఇన్చార్జ్ శైలజ ,జిల్లా క సరళ ,మండల అధ్యక్షురాలు చిదురాల సరూప సమక్షంలో సంధ్యా ను ఎన్నుకున్నారు. తన ఎన్నికకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు సంధ్య తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శారద, స్రవంతి ,సుహాసిని, అన్నపూర్ణ, మంజుల, స్నేహలత పాల్గొన్నారు.

# భవిష్యత్ పౌరులను తీర్చిదిద్దే గురువులకు విద్యార్థుల ఘన సత్కారం



**తరిగొప్పుల, సెప్టెంబర్ 6 (ప్రజాజ్యోతి):** అక్కరాజుపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్.ఎం. సరితా రెడ్డిని ఘనంగా సన్మానించారు. హెచ్.ఎం. సరితా రెడ్డి మాట్లాడుతూ – "ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనది. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే మనకు లభించిన గొప్ప అవకాశం. ప్రతి విద్యార్థి మంచి పౌరుడిగా ఎదగడం ఉపాధ్యాయుల నిజమైన విజయం" అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాములు, ఉమేష్ కుమార్‌లలిత విద్యార్థులు పాల్గొన్నారు.

# సిద్దాపూర్ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**హసన్ పర్తి సెప్టెంబర్–06(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండలంలోని సిద్దాపూర్ గ్రామ ప్రభుత్వ పాఠశాలను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మౌలిక సదుపాయాలను స్వయంగా పరిశీలించి, విద్యార్థులు, ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 10వ తరగతి విద్యార్థులు, విద్యార్థినీలతో ఎమ్మెల్యే మాట్లాడి, క్రమశిక్షణ, కష్టపడి చదవడం, సమయాన్ని సద్వినియోగం చేసుకోవడం వంటి సూచనలు అందించారు. భవిష్యత్తులో ఉన్నత విద్యను పొందుతూ సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించారు. పాఠశాలలో అవసరమైన సదుపాయాల కోసం తగిన చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కలిసి మరింత శ్రద్ధ పెట్టాలని సూచించారు. ఇటీవల ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు అందుకున్న టీచర్లను ఎమ్మెల్యే శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయులే సమాజానికి దారిదీపమని, వారిని గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. తరువాత దాతల సహకారంతో నిర్మించిన సెమినార్ హాల్ ను ఎమ్మెల్యే పరిశీలించారు. పాఠశాలకు నూతన భవనం అవసరం ఉన్నందున త్వరలోనే నిధులు మంజూరు చేయించి భవనం నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి తో పాటు గ్రామస్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్రీడల్లో జిల్లాకు అంతర్జాతీయ కీర్తిని తీసుకురావాలి


**- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్- క్రీడాకారులను అభినందించిన కలెక్టర్**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 06,(ప్రజా జ్యోతి):** క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరుస్తూ హనుమకొండ జిల్లాకు క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో కీర్తిని తీసుకురావాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆకాంక్షించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఆగస్టు 30, 31 వ తేదీల్లో మహబూబ్ నగర్ జిల్లా పాలమూరు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన జూనియర్ స్టేట్ మీట్ లో అథ్లెటిక్స్ లో అండర్ 16 బాలికల విభాగం లో ఓవరాల్ ఛాంపియన్ గా నిలిచిన బాలికలు, ఈనెల 23 నుండి 25 వరకు గుంటూరులోని నాగార్జున యూనివర్సిటీలో జరగనున్న సౌత్ జోన్ నేషనల్ అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన పదిమంది క్రీడాకారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల ప్రతిభను కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రశంసించి మాట్లాడుతూ గుంటూరులో జరగనున్న సౌత్ జోన్ నేషనల్ అథ్లెటిక్స్ పోటీల్లోనూ పతకాలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడాధికారి గుగులోతు అశోక్ కుమార్, అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కే.సారంగపాణి, బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి రమేష్ రెడ్డి, కోశాధికారి నాగ కిషన్, కోచ్ లు శ్రీమన్నారాయణ, రమేష్, నాగరాజు, క్రీడాకారులు పాల్గొన్నారు.



# నాగూర్ల పరామర్శ.



**పరకాల, సెప్టెంబర్ 06, (ప్రజా జ్యోతి):** జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ పిఎసిఎస్ చైర్మన్ పూజారి సాంబయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకుని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర రైతు రుణ విమోచన మాజీ కమిషన్ చైర్మన్ నాగుర్ల వేంకటేశ్వర్లు. వారితో పాటు వడ్డిపల్లి ప్రభు, జూపాక భాస్కర్, అమిర్ ఖాన్, లక్ష్మీపురం మాజీ సర్పంచ్ మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలతో గడపడం ఎంతో ఆనందంగా ఉంది

**- ఎన్ఐటి ప్రొఫెసర్ డా. గోపాల్-ఉపాధ్యాయుడు**

**నిత్యా విద్యార్థి -ఈ.వి. శ్రీనివాసరావు**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 06,(ప్రజా జ్యోతి):** బన్ను న్యూరో హెల్త్ అండ్ రీహాబిలిటేషన్ ఇన్స్టిట్యూట్‌లో టీచర్స్ డే వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎన్ ఐ టి ప్రొఫెసర్ డా. గోపాల్ మరియు బన్ను ఆరోగ్యదా సేవా సొసైటీ కార్యదర్శి ఈ.వి. శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డా. గోపాల్ మాట్లాడుతూ పిల్లలతో గడపడం ఎంతో ఆనందంగా సంతోషంగా అనిపించింది అని పేర్కొన్నారు. కార్యదర్శి ఈ.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు జీవితాంతం విద్యార్థి. ఈ రోజు బన్ను స్పెషల్ స్కూల్‌లో పిల్లలతో కలిసి టీచర్స్ డే వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉంది. ఇటువంటి ప్రత్యేక పిల్లలకు సేవలందిస్తున్న ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు అని అన్నారు. తరువాత ఉపాధ్యాయులను, అలాగే ఎన్ఐటి ప్రొఫెసర్ డా. గోపాల్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బన్ను స్పెషల్ స్కూల్ ప్రిన్సిపాల్ వి. కిరణ్ కుమారి, ఉపాధ్యాయులు, నాన్-టీచింగ్ సిబ్బంది మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్, డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ లు నోటీసు బోర్డుపై ప్రచురణ



**జనగామ (కొడకండ్ల) సెప్టెంబర్ 06 (ప్రజాజ్యోతి) :** త్వరలో జరగనున్న ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలకు సంబంధించిన డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్లు, డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ లను మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలోని నోటీసు బోర్డుపై ప్రచురించినట్లు మండల పంచాయతీ విస్తరణ అధికారి ఇందిర శనివారం తెలిపారు. 08 వ తేదీన రాజకీయ పార్టీలకు సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## ఈనెల 8న ఎమ్మార్పీఎస్ విహెచ్ పిఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాలమేరకు ఎంఎస్పీ ములుగు జిల్లా కార్యదర్శి వెంకటాపూర్ మండల ఇంచార్జి కాడపాక శ్యామ్ మాదిగ ఆధ్వర్యంలో వృద్ధులు వితంతుల వికలాంగుల సమావేశం వెంకటాపూర్ మండలం వెల్తుర్లపల్లి,రామంజాపూర్ గ్రామాలలో జరిగింది. ఈనెల 8న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయడం కోసం (విహెచ్ పిఎస్)వికలాంగులు, వితంతువులు,వృద్ధులతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విహెచ్ పిఎస్ రాష్ట్ర నాయకుడు మంచోజు చంద్రమౌళి మహాజన సోషలిస్ట్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రమేష్ మాదిగ హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వంఎన్నికలమెనిఫెస్టోలోవృద్ధులకువితంతువులు,వికలాంగులకు పెన్షన్ రెట్టింపు చేస్తామని మాట ఇవ్వడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న వృద్ధుల,వితంతుల, వికలాంగుల పెన్షన్ పెంపు విషయంలో జాప్యం చేయడం ఏమాత్రం సరికాదని,కాలయాపనతో పరిపాలన కొనసాగుతుంది. చేయూత పెన్షన్ దారులు వారి ఆగ్రహావేశాలతో రోడ్డు పై రాకముందే వృద్ధులకు రూ. 4వేలు,వితంతులకు రూ. 4వేలు,వికలాంగులకు రూ. 6 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 20 నెలల బకాయిలను కూడా వెంటనే మంజూరు చేసి వృద్ధుల వితంతువుల వికలాంగుల అభిమానం చూరగొనాలని కోరారు. లేని పక్షంలో విహెచ్ పిఎస్ ఆధ్వర్యంలో ఈనెల 8న చలో ములుగు జిల్లా కలెక్టరేట్ ముట్టడికి(మహా ధర్నా)పెద్దఎత్తున వృద్ధులు, వితంతువులు,వికలాంగులను సమీకరించి పోరాటం చేసి పెన్షన్లు సాధిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెల్తుర్లపల్లి గ్రామవికలాంగులు వృద్ధులు వితంతువులు పేరాలమాధవరావు,నిమ్మాపురంరాజయ్య,కనపర్తిసాంబయ్య,బొల్లకొండ రాజమ్మ,బొచ్చు రాజయ్య,గోస్కుల సప్న,కట్ల సుజాత,చిగురు దుర్గమ్మ, కాకి పోశయ్య,కాలవేని స్వరూప,ఎస్కే ఇబ్రహీం, రామక్క,రామంజాపూర్ గ్రామ వితంతువులు, వృద్ధులు,వికలాంగులుసామర్లస్వరూప,ఓనపాకల కొంరమ్మ,బొక్క ఐలమ్మ, కడారి సుభద్ర,కన్నూరి రాధ, రేణికుంట్ల ఐలయ్య, కొయ్యడ రాధ,దుప్పటి లక్ష్మి,చేరాలు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరా లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**-రైతుల గోస పట్టించుకొని ప్రభుత్వం-ఆర్ఎఫ్సీఎల్ లో వెంటనే మరమ్మతులు చేపట్టాలి**

**-ప్రశ్నించే వారిపై కేసులు -బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హరీష్ రెడ్డి**



**గోదావరిఖని , సెప్టెంబర్ 6(ప్రజా జ్యోతి):** రైతులకు యూరియా సరఫరా చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వాళ్ళ హరీష్ రెడ్డి ఆరోపించారు. శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. యూరియా కొరతతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే స్థానిక ఎమ్మెల్యే కాంట్రాక్టర్ ను నాకెంత వాటా ఇస్తావు అని అడగడం సిగ్గుచేటు అన్నారు. రామగుండంలో అరాచకపాలన సాగుతుందని,ఇసుక,మట్టి,బూడిద దందాలు నడుస్తున్నాయని,అడ్డు చెప్పిన వారిపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆక్షేపించారు. గతంలో ఆర్ఎఫ్సిఎల్ లో ఉద్యోగాల విషయంలో మోసపోయిన వారికి ఎంతమందికి డబ్బులు ఇప్పించారని,లోపాయికారి ఒప్పందం ఏమైనా జరిగిందా అని ప్రశ్నించారు. ప్లాంట్ ప్రారంభం నుండి అమ్మోనియా లీకేజీతో స్థానిక గ్రామాల ప్రజలు వాంతులు, విరోచనలతో ఇబ్బందులు పడుతున్నారని,25 రోజులుగా మరమ్మ తులు చేపడుతున్నారని,స్థానిక ఎమ్మెల్యే వెంటనే అక్కడికి వెళ్లి అధికారులపై ఒత్తిడి తెచ్చి మరమ్మతులు తొందరగా పూర్తి చేసేలా చూడాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో రైతులకు సాగునీరు అందిస్తామని,పింఛన్లు పెంచి ఇస్తామని, మహిళలకు రూ. 2500 ఇస్తామని చెప్పి అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. రామగుండం కార్పొరేషన్ కమిషనర్ ఇటీవల అనధికార ఫ్లెక్సీలను పెట్టవద్దని ప్రకటన విడుదల చేశారని,గణేష్ నిమజ్జనంలో ప్రధాన చౌరస్తాలో అధికార పార్టీకి చెందిన ఫ్లెక్సీలు పెట్టడం వెనక అంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థ నిర్వహించేందుకు వెనుకాడుతుందని,ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని రైతులు బొంద పెట్టడం ఖాయమని జోస్యం చెప్పారు. విలేకరుల ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్ ఐత శివకుమార్,మాజీ కోఆప్షన్ మెంబర్ తస్లీమ్ భాను- జహీద్ పాషా,నాయకులు కృష్ణస్వామి,బూరుగు వంశీకృష్ణ,మెరుగు చంద్రమౌళి,మడిశెట్టి రవీందర్,కొండ సురేష్,అనుముల కళావతి,పరుశ స్వాతి,పొన్నం రాజన్న,బోట్ల పోషం,అల్లి గణేష్, కడమండ్ల శ్రీహరి,పొన్నం రాజయ్య,నడిపల్లి సాయి, ఉదయ్,ఎండీ. అతరుద్దీన్,దువసి కార్తీక్,ప్రదీప్,గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్,యువరాజ్ నేత,శ్రీకర్,అవినాష్ పాల్గొన్నారు.


## జోనల్ స్థాయికి క్రీడా పోటీలకు ఎంపికైన వివేకానంద పాఠశాల విద్యార్థులు

**సుల్తానాబాద్ సెప్టెంబర్ 6 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ ఎస్ జి ఎఫ్ మండల స్థాయిలో జరిగిన, ఖో ఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, క్రీడాపోటీలో ఉత్తమ ప్రదర్శన కనబర్చి జోనల్ స్థాయిలో జరిగే క్రీడా పోటీలో పాల్గొనే సుల్తానాబాద్ మండల జట్లకు వివేకానంద పాఠశాల విద్యార్థులు హర్షతేజ మనోజ్ కుమార్ సాహితీ గౌతమ్ లు ఎంపికైనారు. విద్యార్థుల ఎంపిక పట్ల వివేకానంద విద్యా సంస్థల చైర్మెన్ భూసారపు బాలకిషన్ ప్రసాద్ డైరక్టర్ భూసారపు రవీందర్ డైరక్టర్ ఉమారాణి పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వేముల కిరణ్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భూసారపు సాయికిరణ్ వైస్ ప్రిన్సిపాల్ రజిత వ్యాయామ ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## వృధాగా త్రాగునీరు

**– కోతి రాంపూర్ 9వ డివిజన్ లో రహదారి మధ్యలో పైప్ లైన్ ధ్వంసం - మరమ్మత్తుల చర్యలు చేపట్టాలి**

**- సంబంధిత అధికారులు స్పందించాలి**



**కరీంనగర్ సెప్టెంబర్ 06** ప్రజాజ్యోతిః కరీంనగర్ పరిధిలోని 9వ డివిజన్ లో శివాంజనేయ కాలనీ సీసీ రోడ్డు మధ్యలో ఉన్నటువంటి పైప్ లైన్ లీకేజ్ అవ్వడం వలన త్రాగునీరు వృధాగా పోతుందని స్థానికులు ఈ సందర్భంగా ఆరోపిస్తున్నారు రోజులు వారాలు గడుస్తున్న కూడా అధికారులు ఈ సమస్యపై పట్టించుకున్న దాఖలు లేవని వారు ఈ సందర్భంగా వాపోతున్నారు ఈప్పటికైనా వృధాగా పోతున్న త్రాగునీటి సమస్య పై సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు ఈ సందర్భంగా కోరుతున్నారు.

## గంగమ్మ ఒడికి గణపయ్య

**తంగళ్ళపల్లి మండల కేంద్రంలో రెండో వ రోజు కొనసాగుతున్న నిమజ్జనం**



**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 6:( ప్రజా జ్యోతి):**తొమ్మిది రోజులపాటు ఘనంగా పూజలు అందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరుతున్నాడు. శుక్రవారం ప్రారంభమైన నిమజ్జన కార్యక్రమం రెండో రోజు తంగళ్ళపల్లి మండల వ్యాప్తంగా కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం నుండే పెద్ద ఎత్తున గణనాథులు ని వ ం జ్జ నా ని క ి సిద్ధమయ్యాయి. శుక్రవారం కన్నా శనివారమే పెద్ద ఎత్తున వినాయకులు నిమజ్జనానికి తరలి రావాల్సి ఉందని పోలీస్ అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసింది. నిమజ్జనం ప్రశాంతంగా పూర్తయ్యేందుకు పోలీస్, మున్సిపల్, రెవెన్యూ,మెడికల్ %డ%హెల్త్, ఫైర్, ఎలక్ట్రిసిటీ తదితర శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. కాగా ఆదివారం తెల్లవారుజామున ఆరు గంటల వరకు నిమజ్జన ప్రక్రియ కొనసాగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## వైభవంగా గణనాథుని శోభాయాత్ర



**కోనరావుపేట: సెప్టెంబర్.06(ప్రజా జ్యోతి):** వినాయక నవరాత్రి ఉత్సవాలు ముగించుకొని కొనరావుపేట మండలం రామన్నపేట గ్రామంలో గణనాథుని శోభాయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు పురోహితులు గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి డప్పు వాయిద్యాలతో ఊరేగించారు నిమజ్జనోత్సవం లో భాగంగా కోలాటాలతో అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జనం చేశారు.